



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం 24 మే 2025 పేజీలు 9

# కలెక్టర్ గారూ..

## ఈ రేషన్ డీలర్ పై చర్యలుంటాయా..!

**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగులు పంపిణీ చేసిన**
**ఆర్కపల్లి రేషన్ డీలర్ తీరుపై బిఆర్ఎస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడి మండిపాటు**



మాడ్గుల, మేజర్ న్యూస్ ( మే 23): ప్రభుత్వ నిబంధనలు గాలికొదిలి ఓ రేషన్ డీలర్ రాజకీయపార్టీ కార్యకర్తలా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగులు పంపిణీ చేయడం మండలంలో చర్చకు దారితీసింది.రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లు మంజూరు చేసిన పలువురు లబ్ధిదారులకు శుక్రవారం మాడ్గుల మండలం ఆర్కపల్లి రేషన్ డీలర్ జర్పుల లక్యనాయక్ ప్రొసిడింగులు పంపిణీ చేసినట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జర్పుల విజయ్ కుమార్ నాయక్, మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్ నాయక్‌లు తెలిపారు. మిగతా 2లో

## గ్రామ పాలన అధికారి పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సిసిఎల్ఏ మార్గదర్శకాలను అనుసరించాలి



**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

వికారాబాద్ జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ ( మే 23 ) : గ్రామ పాలన అధికారి పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు, సీఎస్-ఎల్ఏ మార్గదర్శకాలను అనుసరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. మిగతా 2లో

## గ్రామ పాలన అధికారి పరీక్షకు

# అన్ని ఏర్పాట్లు పూర్తి

**ఈ నెల 25న కూకట్‌పల్లిలో నిర్వహణ - మేడ్చల్ కలెక్టర్ గౌతం**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( మే, 23):గ్రామ పాలన అధికారి (విఆర్ఓ) పరీక్షకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని కూకట్ పల్లిలో గల మహిళా డిగ్రీ కళాశాలలో ఈ నెల 25న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ఈ పరీక్ష జరగనుందని చెప్పారు. మిగతా 2లో



# రాహుల్ గాంధీ ఆలోచనలు - ప్రజల్లోకి బలంగా!

**▶▶ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు లక్ష్యంగా “వైట్ టీ షర్ట్” శిక్షణా శిబిరం**
**▶▶ యువజన నాయకులకు మంత్రి శ్రీధర్ బాబు దిశానిర్దేశం**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే, 23): దేశంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సాగిస్తున్న నియంతృత్వ పాలనకు చరమగీతం పాడేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోందని, ఇందుకోసం రాహుల్ గాంధీ ఆవిష్కరించిన ఆలోచనలు, పార్టీ విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర బాల వికాస కేంద్రంలో శుక్రవారం ప్రారంభమైన “వైట్ టీ షర్ట్” శిక్షణా శిబిరాన్ని ఆయన సందర్శించారు. అనంతరం యువజన నాయకులకు దిశానిర్దేశం చేశారు. మిగతా 2లో



# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు ఇండ్లు

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 23): కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నాటి నుండి నేటి వరకు పేదలకు ఇండ్ల మంజూరి జరిగిందని. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదింటి కలను నాటి పాలకులు మరచి పోయారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్ట, మహల్ ఎలికట్ట, మొగిలిగిద్ద, ఎల్లంపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అదేవిదంగా ఎలికట్ట గ్రామంలో రు.15 లక్షలతో నిర్మిం చబోయే సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజ కార్య క్రమానికి గ్రామాలకు వెల్లిన ఎమ్మెల్యేకు మహిళలు ఘన స్వాగతం పలికారు. మిగతా 2లో

# కల్వకుర్తి నియోజకవర్గంకు 8 సబ్ స్టేషన్లు 300 ట్రాన్స్ ఫార్మర్లు మంజూరి

**▶▶ నియోజకవర్గంలో విద్యుత్ అవసరాలకు 2.30 కోట్ల రూపాయల మంజూరి ▶▶ కేఎల్ఐ ద్వారా 34 వేల ఎకరాలకు సాగునీరు ▶▶ 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం ▶▶ ఈనెల 26 న డిప్యూటీ సీఎం శంకుస్థాపన ▶▶ కల్వకుర్తి కాంగ్రెస్ లో గ్రూపులు లేవు తగాదాలు లేవు ▶▶ మీడియా అసత్య ప్రచారాన్ని మానుకోవాలి**

2 లో



# కల్వకుర్తి నియోజకవర్గంకు 8 సబ్ స్టేషన్‌లు 300 ట్రాన్స్ ఫార్మర్లు మంజూరి

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే23) కల్వకుర్తి నియోజకవర్గం కు 8 విద్యుత్ సబ్ స్టేషన్లు, 300 ట్రాన్స్ ఫార్మర్లు మంజూరి అయినట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. ఈనెల 26న తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామ సమీపంలో సబ్ స్టేషన్ నిర్మాణానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క భూమి పూజ చేస్తారని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం ఆమనగల్లు లో విలేకరులతో మాట్లాడుతూ కేఎల్ఐ ద్వారా ఆగస్టు, సెప్టెంబర్ నెలలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించి 34 వేల ఎకరాలను సాగులోకి తీసుకువస్తామని చెప్పారు. నియోజకవర్గంలోని పోడు భూములకు పట్టాలు ఇచ్చి ఇందిరా గిరిజలసౌద వికాస్ పథకం ద్వారా సాగులోకి తీసుకువచ్చేందుకు సీఎం అంగీకరించినట్లు చెప్పారు. నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలను అధిగమించేందుకు 2. 30 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఆయన వివరించారు. గత పాలకులు అభివృద్ధిని మరిచి హామీలతోనే కాలం వెల్లదీశారని ఆయన ఆరోపించారు. నియోజకవర్గంలో రోడ్లు, విద్యా వ్యవస్థను గత ప్రభుత్వం అస్తవ్యస్తం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో నియోజకవర్గంలో 600 కోట్లతో రోడ్లను అభివృద్ధి చేసినట్లు, మరో 400 కోట్ల రూపాయలు రోడ్ల అభివృద్ధికి అవసరం ఉందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ఎలాంటి వివక్ష పాటించలేదని అర్హులైన నిరుపేదలకే కేటాయించామని, అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. త్వరలో తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామ సమీపంలో 25 ఎకరాలలో 200 కోట్ల రూపాయలతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. మీడియా అసత్య ప్రచారం మానుకోవాలి...... కల్వకుర్తి నియోజకవర్గంలో తనకు, ఏఐసిసి కార్యదర్శి వంశీ చందర్ రెడ్డి కి ఎలాంటి గొడవలు, గ్రూపులు లేవని అందరం కాంగ్రెస్ పార్టీ సభ్యులమేనని ఎమ్మెల్యే చెప్పారు. కొన్ని మీడియా సంస్థలు తమ మధ్య పాత, కొత్త కాంగ్రెస్ పార్టీల పేరుతో గ్రూపులు ఉన్నాయని అసత్య ప్రచారం చేస్తున్నాయని తప్పుడు ప్రచారాలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని ఆయన సూచించారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బాలాజీ సింగ్, యాట గీతా నరసింహ, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, బిఖ్య నాయక్, శ్రీనివాస్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, మంగ్లీ రాములు, బిచ్చ నాయక్, విజయ్, జగన్, అప్పం శ్రీను, శ్రీశైలం, కృష్ణ నాయక్, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, దశరథం, బాబా, అజీమ్, పరమేష్, ఖాదర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన అధికారి పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సిసిఎల్ఏ మార్గదర్శకాలను అనుసరించాలి

**మొదటిపేజీ తరువాయి...** 1. హాల్ టికెట్ డౌన్లోడ్ చేయాలి మరియు వివరాలను ధృవీకరించాలి:
ప్రతి అభ్యర్థి తన హాల్ టికెట్‌ను ముందుగా డౌన్లోడ్ చేసుకుని, అందులో ఉన్న వ్యక్తిగత వివరాలు సరిగ్గా ఉన్నాయా లేదా అని పరిశీలించాలి. అలాగే, పరీక్ష కేంద్రం చిరునామాను ముందుగానే గుర్తించుకోవాలి.
2. పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు తీసుకురావాలి:
రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను తీసుకురావాలి. వాటిలో ఒకదాన్ని నియంత్రణాధికారి (Controlling Officer) సంతకం చేసి హాల్ టికెట్‌పై అంటించాలి. మరో ఫోటోను పరీక్ష గదిలో పర్యవేక్షకునికి (Invigilator) అప్పగించాలి.
3. నిషేధిత ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకురావద్దు:
మొబైల్ ఫోన్లు, డిజిటల్ వాచీలు, పెన్‌డ్రైవ్‌లు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష హాలులో నిషేధించబడ్డాయి. ఇటువంటి వస్తువులు తీసుకురావద్దని అభ్యర్థులకు సూచన.
4. పరిగణనలోకి తీసుకునే పెన్:
అభ్యర్థులు బ్లూ లేదా బ్లాక్ కలర్ బాల్ పాయింట్ పెన్ మాత్రమే తీసుకురావాలి. జెల్ పెన్‌ను ఉపయోగించవద్దు.
5. నియమాలతో సహకరించాలి:
పరీక్ష గదిలో అభ్యర్థులు నిశ్శబ్దంగా ఉండాలి. పర్యవేక్షకుల సూచనలకు పూర్తిగా సహకరించాలి. పరీక్ష హాలులో నియమావళికి విరుద్ధంగా ప్రవర్తించిన వారి పట్ల చట్ట రిత్యా చర్య తీసుకునబడును.
6. పరీక్ష కేంద్రానికి సమయానికి రావాలి:
అభ్యర్థులు ఉదయం 10:00 గంటల లోపు పరీక్ష కేంద్రానికి తప్పనిసరిగా చేరుకోవాలి. నిమిషం ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులు పరీక్ష హాలులోకి అనుమతించబడరని అధికారుల స్పష్టం.
7. ఎంప్లాయ్ గుర్తింపు కార్డ్ మరియు ఆధార కార్డ్ తప్పనిసరిగా తీసుకురావాలి.
అభ్యర్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి భవిష్యత్ విజయాలకు జిల్లా కలెక్టర్ గారు శుభాభినందనలు తెలిపారు.

## గ్రామ పాలన అధికారి పరీక్షకు

# అన్ని ఏర్పాట్లు పూర్తి

**మొదటిపేజీ తరువాయి...** జిల్లాలో అర్హత పొందిన 52 మంది విఆర్ఓలు ఈ పరీక్షకు హాజరయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.
పరీక్షా కేంద్రానికి ఉదయం 9:30 నుంచి 10:00 గంటల మధ్య మాత్రమే ప్రవేశం కల్పిస్తామని, అభ్యర్థులు తప్పనిసరిగా అర్ధగంట ముందుగానే కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.
పరీక్షకు సంబంధించి అభ్యర్థులకు ఏవైనా సందేహాలుంటే టోల్-ఫ్రీ నెంబర్ 733720990 ద్వారా సంబంధిత అధికారులను సంప్రదించవచ్చని కలెక్టర్ గౌతమ్ తెలిపారు.
3: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం ఫోట్రూ

## పిసిసి రాష్ట్ర కార్యదర్శి రాంరెడ్డి పితృవియోగం



షాబాద్ మేజర్ న్యూస్ ( మే 22 ) : షాబాద్ మండలం మాచన్ పల్లి గ్రామానికి చెందిన టీ పి సి సి రాష్ట్ర కార్యదర్శి నాగరాగూడెం రాంరెడ్డి మాతృమూర్తి లక్మమ్మ స్వర్గస్థులైనరు. వారి పార్థివ దేహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ భీమ్ భరత్ మరియు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, మొయినాబాద్ మండల పార్టీ అధ్యక్షులు మానయ్య, తదితర నాయకులు సుమన్ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులు విడుదల

### హర్షం వ్యక్తం చేసిన మాజీ సర్పంచ్‌లు



జిల్లేడు- చౌదరి గూడెం:( మే:23), రాష్ట్ర ప్రభుత్వ ము ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎట్టకేలకు పెండింగ్ బిల్లులు మంజూరీ చేయడం వల్ల మాజీ సర్పంచ్ లు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, సంబంధిత శాఖ మంత్రి శితక్కకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు ధన్యవాదాలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్షం వల్లనే బిల్లులు చెల్లించని కారణంగా సర్పంచ్ లు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. వారి బాధలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూడలేక ఎట్టకేలకు నిధులు మంజూరు చేశారు అని ఆయన అన్నారు. ప్రభుత్వం 153. కోట్ల రూపాయలను విడుదల చేసిందని ఆయన తెలిపారు. ఈ డబ్బులచే దాదాపు 10. వేల పెండింగ్ బిల్లులు చెల్లించ వచ్చని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ముందుగా గ్రామ స్వరాజ్యం బలపడే విధంగా గ్రామ పంచాయతీ లకు నిధులు కేటాయిం చినందుకు ఎంతొ ఊరట లభించింది అని ఆయన అన్నారు. గత మూడు సంవత్సరాలుగా సర్పంచులు బంగారు నగలను బ్యాంక్ లలో తాకట్టు పెట్టారు అని ఆయన అన్నారు. ఎంతోమంది సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటన జరిగిన వని ఆయన తెలిపారు. సంబంధిత శాఖ మంత్రి ధనసరి శితక్క కు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మన ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్ లకు జిల్లేడు- చౌదరి గూడెం మండల ము తరపున మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు ధన్యవాదాలు తెలిపారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని శుక్రవారం మధ్యాహ్నం (24-05- 2025) నిర్వహించడం జరుగుతుందనీ టి పి సి సి క్యాంపియన్ ఛాంపియన్ కమిటీ చైర్మన్. మాజీ ఎంపీ , ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మధుయాష్కి గౌడ్ శుక్రవారం ప్రకటనలు తెలిపారు.సమావేశానికి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి , జిల్లా పరిశీలకులు శివసేన రెడ్డి హాజరవుతున్నారనీ పేర్కొన్నారు. సహకరించారు వన్ కన్వెన్షన్ హాల్లో (ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ పక్కన) మధ్యాహ్నం 2 గంటల కు కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు.

## రాహుల్ గాంధీ ఆలోచనలు - ప్రజల్లోకి బలంగా!






**మొదటిపేజీ తరువాయి...** "వైట్ టీ షర్ట్ ఉద్యమం" రాహుల్ గాంధీ నడిపిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక కార్యక్రమమని అభివర్ణించిన శ్రీధర్ బాబు, ఇందులో ప్రతిఫలించేది కరుణ, ఐక్యత, అహింస, సమానత్వం, అందరికీ పురోగతి లాంటి విలువలేనన్నారు. ఈ ఉద్యమం యువజన నాయకుల్లో ప్రజాస్వామ్యంపై విశ్వాసం, నైతిక నిబద్ధత పెంపొందిస్తుందని పేర్కొన్నారు.
"యువజన కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక" అని అభివర్ణించిన ఆయన, దేశ రాజకీయాల్లో యువజన నాయకులు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయాలన్న దిశగా ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ సయ్యద్ ఖలీద్, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రవణ్ రావు, నాయకులు నితీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు ఇండ్లు



**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని, ప్రతి పేదవాడు సంతోషంగా ఉండాలనేది కాంగ్రెస్ లక్ష్యమన్నారు. ఇందులో బాగంగానే ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, రు.500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్‌ల వరకు ఉచిత విద్యుత్ ఇలా ఎన్నో పథకాలు పేదలను దృష్టిలో పెట్టుకుని ప్రవేశపెట్టినవేనన్నారు. ఎన్నికలకు ముందు గ్రామాల్లో పర్యటించిన సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని నెరవేరుస్తూ వచ్చామన్నారు. ఇటీవలే ముఖ్యమంత్రి రేవ ంత్ రెడ్డి మొగిలిగిద్ద గ్రామానికి వచ్చి గ్రామాభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులను అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బన్సిలాల్, పంచాయితీ కార్యదర్శి తేజస్విని, మాజీ జెడ్పిటిసి వెంకట్రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్, మాజీ ఎంపిటిసిలు కోట్ల శ్రీశైలం, శ్యాంసుందర్, శివలింగం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టర్ గారూ..

## ఈ రేషన్ డీలర్ పై చర్యలుంటాయా..!

**మొదటిపేజీ తరువాయి...**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఓ రాజకీయ పార్టీ కార్యకర్తలా లబ్ధిదారులకు ప్రొసిడింగులు పంపిణి చేయడమేంటని వారు ప్రశ్నించారు. నిబంధనలు బేఖాతరు చేసిన ఆర్కపల్లి రేషన్ డీలర్ పై జిల్లా కలెక్టర్ కఠినచర్యలు తీసుకొని, భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగులెవరు కూడ రాజకీయపార్టీ కార్యకర్తల్లా పనిచేయకుండ పకడ్భంది చర్యలు చేపట్టాలని మాజీ ఎంపిపి జైపాల్ నాయక్, బిఆర్ఎస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయక్‌లు కోరారు.

### పూర్ణహుతితో ముగిసిన ఉద్దె మర్రి

# శ్రీ విష్ణు శివాలయం బ్రహ్మోత్సవాలు

- మూడు రోజుల పాటు స్వామి వార్ల కు ప్రత్యేక సేవలు
- అందరి సహకారంతో బ్రహ్మోత్సవాలు విజయవంతం
- ఆలయ కమిటీ చైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరీ





**శామీర్ పేట్,మేజర్ న్యూస్ ( మే 23):** ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయం బ్రహ్మోత్సవాలు పూర్ణహుతి తో శుక్రవారం ముగిశాయి. మూడు రోజుల పాటు ఆలయంలో బ్రహ్మోత్సవాలు కన్నులపండుగలా సాగాయి.చివరి రోజు సుప్రభాత సేవతో మొదలుకొని వాయిద్య గోష్టి, నిత్య అర్చన, మూలమంత్ర హవనం, సుదర్శన హెూమం, రుద్ర హవనం, బలిహరణం, మహాదాశీర్వచనం, ఋత్విక్ సన్మానం, తీర్థప్రసాదం వితరణ వంటి కార్యక్రమాలు నిర్వహించి 39వ బ్రహ్మోత్సవాలను మహాపూర్ణహుతితో ముగించారు. మూడు రోజుల పాటు వైభవంగా జరిగిన ఆలయ బ్రహ్మోత్సవాల ముగింపు వేడుకల్లో పలువురు ప్రముఖులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. వేదపండితులు మంత్రోచ్చరణాల మధ్య స్వామివారి ఆశీర్వాచనం చేశారు.అందరి సహకారంతో బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసుకున్నామని ఆలయ కమిటీ చైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరీ అన్నారు.ఈ బ్రహ్మోత్సవాల కార్యక్రమం లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన శ్రీ వేంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తులకు నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన ప్రతి భక్తుడికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించగలిగామని తెలిపారు. ప్రధానంగా బ్రహ్మోత్సవాలకు విజయవంతం అయ్యేందుకు సహకరించిన పారిశుధ్య కార్మికులకు, పోలీస్ సిబ్బందికి,ప్రింట్ అండ్ ఎల క్ట్రానిక్ మీడియా, దాతలకు ఆలయ చైర్మన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# టీబి ముక్త అభియాన్

## కార్యక్రమంపై అవగాహన సదస్సు.



**దోమ, మేజర్ న్యూస్ (మే 23)**
దోమ మండల కేంద్రంలో టీబి ముక్త అభియాన్ కార్యక్రమము దోమ మండలంలో టిబి ముక్తాభియాన్ కార్యక్రమం నిర్వహిచారు. శుక్రవారం క్షయ వ్యాధి రక్తపోటు హెచ్ఐవి ధూమపానము మధుమేహ ము తదుపరి వ్యాధులపై ప్రజలకు అవగాహన సదస్సు కల్పించారు. అవసరమైన వారికి ఎక్రే పరీక్షకు పంపింస్తునామాని పరీక్షలు అవసరమైన వారికి చేయిస్తునమన్నారు.15 రోజుల పైబడిన వారికి దగ్గు ఛాతిలో నొప్పి జ్వరము బరువు తగ్గుట ఆయాసము ఉన్నవారు కచ్చితంగా తెమల పరీక్ష చేయించుకోవాలి అని పౌష్టికాహారం కొరకు ప్రతి టిబి పేషెంటుకు 1000 రూపాయలు ప్రతి నెల వారి బ్యాంకు ఖాతాలో జమ చేయబడును, వీరికి 6 నెలలు మందులు ఉచితంగా అందించబడును అని సిహెచ్ఓ విజయలక్ష్మి ప్రజలకు సూచించినారు.

అదేవిధంగా హెచ్ఐవి తో ఉన్న ప్రతి ఒక్కరూ తెమడ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమ ము 100 రోజులు టిబి అవగాహన కల్పించడం సర్వే చేయించి పేషెంట్స్ ను గుర్తించడం వారికి మందులు సరఫరా చేయడము జరుగుతుందని జిల్లా టిబి అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్ తెలిపారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ అఖిల్,పల్లె దావకాన మెడికల్ ఆఫీసర్ హెచ్. ఈ.ఓ. ప్రభూలింగం, డి.పి.ఓ.హైదర్ అలీ, ఎస్టిఎల్ఎస్ నవీన్ గౌడ్, గఎస్ టి ఎస్ గోపాల్, టీపీహెచ్చీ రాజు నాయక్, ఏఎన్ఎంలు, ఆశలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో కోవిడ్ పాజిటివ్ కేసు

## - పూర్తి నియంత్రణలో పరిస్థితి : డాక్టర్ సీ. ఉమా గౌరిలి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మే,23):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ సీ. ఉమా గౌరి ఒక కోవిడ్-19 పాజిటివ్ కేసు నమోదైన విషయాన్ని శుక్రవారం ధృవీకరించారు.

ఈ కేసు వివేకానందనగర్, కూకట్‌పల్లి నివాసి అయిన పల్మనాలజిస్ట్ వద్ద గుర్తించబడింది.

ఈ వ్యక్తి ఐదు రోజుల పాటు ఐసోలేషన్ నిబంధనలను పాటించారు. కాంటాక్ట్ ట్రేసింగ్ పూర్తయింది. కుటుంబ సభ్యులు మరియు సన్నిహితులలో ఇప్పటివరకు ఎటువంటి లక్షణాలు కనిపించలేదు. ప్రస్తుతం ఆయన పూర్తిగా కోలుకున్నారు. నియంత్రణ చర్యలు కొనసాగుతున్నాయి. కుటుంబ సభ్యులు వైద్య అధికారుల పర్యవేక్షణలో ఉన్నారు.

ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని డాక్టర్ ఉమా గౌరి తెలిపారు. "ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు వైద్య ఆరోగ్యశాఖ సిద్ధంగా ఉంది" అని ఆమె భరోసా ఇచ్చారు.

జ్వరం లేదా కోవిడ్ లక్షణాలు ఉన్నవారు తమ ప్రాంతంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, బస్తీ లేదా పల్లె దవాఖానాలను సంప్రదించవచ్చని సూచించారు.

## ప్రశాంతంగా ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు



విద్యార్థుల హాల్ టికెట్ పరిశీలిస్తున్న కళాశాల అధ్యాపకులు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 23)**
ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు కుల్కచర్ల మండల కేంద్రంలోని వివేకానంద కళాశాలలో శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు సజావుగా రాసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. విద్యార్థులు ఎలాంటి మాల్‌ప్రాక్టీస్కు పాల్పడకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కళాశాల నిర్వాహకులు తెలిపారు.

### భక్తులతో కిటకిటలాడుతున్న

## రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు



**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ మే 23:-** భక్తులు కోరిన కోరికలు తీర్చే మైమ గళ్ళ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి భక్తుల తాకిడితో కిటకిటలాడుతుంది తాండూరు మండల పరిధిలో ని పాటు ఇతర రాష్ట్రాల నుండి భక్తుల సంఖ్య పెరగడంతో దేవదాయ శాఖ చైర్మన్ నవీన్ రెడ్డి ఈవో శేఖర్ గౌడ్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు దగ్గర ఉండి భక్తులకు ఎలాంటి అనుసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు వచ్చే భక్తులకు నీటి సౌకర్యం, వాహనాలకు అంతరాయం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు భక్తులు అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి వారు మొక్కలు తీర్చుకున్నారు పెళ్లైన కొత్త దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామ మాజీ సర్పంచ్ సాయిలు డైరెక్టర్లు బైండ్ల రాజు, బాలయ్య గౌడ్ లాల్య నాయక్, చెవిటి లక్ష్మి, ఈశ్వరమ్మ పెద్దింటి శాంతమ్మ జాతర ఉత్సవాల్లో పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.

## పెళ్ళి వేడుకలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**దోమ,మేజర్ న్యూస్ (మే 23)**
దోమ మండల కేంద్రం లోని ఎస్ జీ గార్డెన్ లో శుక్రవారం జరిగిన బోయిని దస్తయ్య -రూప శ్రీ వివాహానికి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి హాజరు అయ్యారు. దోమ మాజీ సర్పంచుల సంగం అధ్యక్షులు రాజిరెడ్డి మాజీ జడ్పీటీసీబోయిని లక్ష్మయ్యలతో కలిసి నూతన వదువరులను ఆశీర్వది ంచారు. అంతకు ముందు జిల్లా జడ్పీటీసీ నాగిరెడ్డి, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్, పంచాయతీ వార్డ్ సభ్యులు బండి సాయిలు, బీఎస్ ఆర్ యువ నాయకులు శివ భాస్కర్ రెడ్డి, బోయిని శివ, అనంతయ్య, తదితరులు పాల్గొని నూతన జంటను ఆశీర్వదించారు.

## వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కొప్పుల, మాజీ పి. ఏ. సి.యస్. చైర్మన్ ప్రభాకర్ రెడ్డి

**దోమ, మేజర్ న్యూస్ (మే 23)**



దోమమండల పరిధిలో ని గుండాల గ్రామంలోని శుక్రవారం దోమ అంజిలయ్య కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గుండాల్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డి . జగత్ రెడ్డి , గ్రామ కమిటీ అధ్యక్షులు బోయిని బాలరాజ్, సాతు నూరి దస్తయ్య, కుక్కలి మహేష్, కొల్ల రమేష్, సాతునూర్ మహిపాల్, కుక్కలి వెంకటేష్ హార్జన్ బాలయ్య, దోమ దస్తయ్య, చింతకింది శివయ్య, మోత్యా నాయక్, ఇబ్రాపల్లి మల్లయ్య, హార్జన్ దేవయ్య బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా పాలనలో పేదల సొంతింటి కల సాకారం

### జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 23): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో పేదలకు సొంతింటి కల సాకారమవుతుందని జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డిలు అన్నారు. మండలంలోని కొత్తగూడలో శుక్రవారం ప్రభుత్వం 34 ఇళ్లు మంజూరు చేయడంతో 22 మంది లబ్ధిదారులకు పట్టా పత్రాలు అందించారు. అనంతరం ఇళ్ల నిర్మాణానికి ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారుడు తాళ్ల మల్లేష్ ఇంటికి ముగ్గు పోసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...65 గజాలలో ఇళ్లు నిర్మించుకోవాలని, బేసిమెంట్‌కు లక్ష, గోడలకు లక్ష, స్లాబ్‌కు రెండు లక్షలు, ఇంటినిర్మాణం పూర్తికి లక్ష రూపాయలు అందిస్తారని తెలిపారు. ఎంపీడీవో మాట్లాడుతూ... ఇళ్లు లేని లబ్ధిదారులు ఉన్నట్లు మాదృష్టికి తీసుకవస్తే ఇళ్లు మంజూరు చేస్తామని ఈసందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి బొక్క భూపాల్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బొక్క సంజీవరెడ్డి, సౌడవు శేఖర్ గౌడ్, ఎండి ఖదీర్, హనుమంత్‌రెడ్డి, కుమ్మరి కృష్ణ, బొక్క దేవేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, లక్ష్మీపతి గౌడ్, లక్ష్మణ చారీ, పిట్టల యాదయ్య, బాలమణి,జ్యోతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదలకు ఇందిరమ్మ ఇళ్లు...



మణికొండ మేజర్ న్యూస్ (మే 23)ః తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇళ్లు పథకంలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని శుక్రవారం బాపుహిల్స్ కాలనీ నందు ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారు ఎర్రోళ్ల రాధిక ప్లాట్ నందు కమీషనర్ ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో ఇళ్లు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెరిఫికేషన్ అధికారి శివసాయి, మేనేజర్ శ్రీధర్, గృహనిర్మాణ ఏ.ఈ. ఇబ్రహీం, వార్డు అధికారులు రాజేశ్, బిల్ కలెక్టర్ వర్మ, లక్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభిత్వహయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

### – కాంగ్రెస్ సీనియర్ నేత, ఎల్.హెచ్.పి.ఎస్ జిల్లా కార్యవర్గసభ్యుడు లాలునాయక్

మాడ్గుల, మేజర్ న్యూస్ ( మే 23): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత, ఎల్.హెచ్.పి.ఎస్ జిల్లా కార్యవర్గసభ్యుడు జఠావత్ లాలునాయక్ అన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్ రెడ్డిల ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపికచేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు పల్లుతాండ గ్రామపంచాయతి పరిధిలోని పడమటితాండకు చెందిన జఠావత్ బుజ్జి, నేనావత్ కంసీలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగులను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి లాలునాయక్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను పకడ్బందీగా అమలుచేస్తున్నట్లు తెలిపారు. మొదటివిడతగా పడమటితాండలో ఇద్దరు లబ్ధిదారులు కాగా మండలం మొత్తంగా 504 ఇండ్లు ప్రభుత్వం మంజూరుచేసినట్లు లాలునాయక్



వివరించారు. ప్రజలందరు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జఠావత్ శర్మ, జఠావత్ చైర్మన్, జఠావత్ పాండు, శర్మన్ , లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఉమెన్ ఫర్ ట్రీస్ కార్యక్రమం...



మణికొండ మేజర్ న్యూస్ (మే 23)ః అమృత్ మిత్ర ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగంగా ఉమెన్ ఫర్ ట్రీస్ కార్యక్రమంలో భాగంగా శుక్ర వారం మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ పలువురు మహిళలతో కలిసి ఇబ్రహీం బాగ్ చెరువుకి ఇరువైపులా మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ మహిళా సంఘాల ప్రతినిధులతో మాట్లాడుతూ కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని మహిళల ద్వారా మొక్కలు నాటుట మరియు సంరక్షణ అవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్, టిఎంసి లక్ష్మీ, డిప్యూటీ ఈఈ. శివసాయి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్లను వేగవంతం చేయాలి : ఎంపీడీవో శైలజరెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మే23): ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను వేగవంతం చేయాలని ఎంపీడీవో శైలజ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మాన్సాన్‌పల్లి, తుమ్మలూర్ గ్రామాల్లో ఇందిర మ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని గుత్తేదారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో తుమ్మలూర్ మాజీ సర్పంచ్ మద్ది సురేఖ కరుణాకర్‌రెడ్డి, రంగారెడ్డిజిల్లా కబడ్డి ఛైర్మన్ మద్ది కరుణాకర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి పంచాయితీ కార్యదర్శులు జావేద్, అలివేలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రసాయనిక ఎరువుల వినియోగంతో నేల సాంద్రతకు ప్రమాదం



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే 23 )రసాయనిక ఎరువుల వినియోగంతో నేల సాంద్రత దెబ్బతింటుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు నిర్మల, స్వప్న శ్రీ, సుచరితాదేవి లు చెప్పారు. శుక్రవారం ఆమనగల్లు మండలంలోని మంగళపల్లి గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు మాట్లాడుతూ నేల ఆరోగ్య పరిరక్షణకు జీవామృతం వర్మి కంపోస్ట్ నీంటెక్ వంటి సేంద్రీయ మార్గాలే పరిష్కారమని వారు పేర్కొన్నారు.ఆధునిక వంగడాలు సాగు చేయాలని నేల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. రాయితీపై ప్రభుత్వం అందించే విత్తనాలు, సబ్సిడీ యంత్రాలు ట్రాక్టర్, డ్రిప్ ఇరిగేషన్ పై అవగాహన కల్పించారు. నీటి ఎద్దడి నివారణకు బిందు, తుంపర సేద్యం ద్వారా నీటిని ఆదా చేయవచ్చునని వారు చెప్పారు.మొక్కజొన్న, కంది, జొన్న, శనగ లాంటి పంటలు సేద్యం చేసుకుని రైతులు అధిక లాభాలు పొందాలని వారు పేర్కొన్నారు. రైతులు కొనుగోలు చేసిన ఎరువులు విత్తనాల రసీదులు భద్రంగా ఉంచుకోవడం ద్వారా పంట నష్టపరిహారానికి దోహదపడతాయని వారు సూచించారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్, విస్తరణ అధికారి కేదర్, రైతు సంఘాల ప్రతినిధులు, రైతులు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఆలయ కమిటీ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

### -రూ.2లక్షల90వేల విరాళం అందజేసిన శ్రీధర్ దంపతులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 23) ః ఆలయ కమిటీ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మాజీ సర్పంచులు అనూషసత్యయ్యగౌడ్, రాములుగౌడ్ అన్నారు. మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి మణికొండ వాస్తవ్యులు మోరంపూడి శ్రీధర్,పద్మజ దంపతులు ఆలయ నిర్మాణంలో తనవంతుగా రూ.2లక్షల90వేలు విరాళం అందజేస్తున్నారు. ఈసందర్భంగా మోరంపూడి శ్రీధర్ మాట్లాడుతూ.... గ్రామంలో హనుమాన్ దేవాలయం నిర్మించడంలో తనవంతు భాగస్వామ్యం అందించడం పూర్వజన్మసుకృతమని, ఎంతో అదృష్టంగా భావిస్తున్నాని తెలిపారు. మనం చేపట్టే ప్రతి పనిలో హనుమాన్ నామం స్మరిస్తే ఆ పని తక్షణమే నెరవేరుతుందన్నారు. హనుమాన్ ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. ప్రతి ఒక్కరికి దేశభక్తితో పాటు దైవభక్తి కూడా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు చంద్రయ్యగౌడ్, గొంగుపల్లి వెంకటయ్య, కావలి నారాయణ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు... పేదలకు వరం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 23):కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పేదలకు వరం లాంటి దని జల్ పల్లి మున్సిపాలిటీ 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నవీన్ గౌడ్ అన్నారు. పేద ప్రజల ఇంటి నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న 5 లక్షల ఆర్థిక సహాయంతో జల్ పల్లి మున్సిపాలిటీ ప్రజలు ఆనందంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారన్నారు.ఈ మేరకు శుక్రవారం జల్ పల్లి మున్సిపాలిటీ 17వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన పత్రాన్ని వార్డ్ ఆఫీసర్ తో కలిసి అర్హులైన పేద ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కె శ్రీకాంత్, ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 29న తై బజార్ వేలం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 23):జల్ పల్లి పురపాలక కార్యాలయంలో ఈనెల 29న తై బజార్ వేలం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఓ ప్రకటనలో తెలిపారు. జల్ పల్లి మున్సిపల్ కు సంబంధించి 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను వేలం పాట నిర్వహిస్తున్నామని, ఆసక్తిగల వారు తై బజార్ కు సంబంధించిన వివరాలను మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించి తెలుసుకోవాలని కోరారు. తై బజార్ వేలం పాటలో పాల్గొనే వారు రూ:1లక్ష డి.డిని మున్సిపల్ కమిషనర్ పేరు మీద కట్టి, రశీదును ఈనెల 29న గురువారం మున్సిపల్ కార్యాలయంలో జత పరిచి వేలంలో పాల్గొనాలని కోరారు.

# రాజీవ్ యువ వికాసం పథకం

## అమలును వేగ వంతంగా పూర్తి చేయాలి

: అదనపు కలెక్టర్ రాధికా గుప్తా




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మే,23):** రాజీవ్ యువ వికాసం పథకం అమలును వేగవంతంగా పూర్తి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖల సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆరు రకాలుగా ఏర్పాటవుతున్న యూనిట్లకు లబ్ధిదారుల ఎంపిక మండలాల వద్ద వేగంగా పూర్తిచేయాలని సూచించారు. ఎంపికైన దరఖాస్తుల పరిశీలనను బ్యాంకులు తక్షణమే పూర్తి చేయాలన్నారు. జూన్ 2వ తేదీలోగా యూనిట్ల మంజూరు పత్రాలు లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. శాఖల మధ్య సమన్వయంతో పథకం అమలు జరిగితేనే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. ముఖ్యమంత్రి ఈ పథకంపై ప్రతిరోజూ సమీక్ష నిర్వహిస్తున్న నేపథ్యంలో ఎలాంటి ఆలస్యం జరుగకుండా అన్ని విభాగాలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.

లబ్ధిదారుల ఎంపిక, బ్యాంకుల లింకేజీ, ఫైనాన్స్ అనుమతుల అంశాల్లో సంబంధిత శాఖలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలన్నారు. ఎంపీడీవోలు, మున్సిపల్ అధికారులు, బ్రాంచ్ మేనేజర్లు ఒకే దిశగా కృషి చేయాలన్నారు. లబ్ధిదారులు తగిన పత్రాలు సమర్పించి మంజూరు పత్రాలు సకాలంలో పొందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ సమీక్షా సమావేశంలో రాజీవ్ యువ వికాసం పథకం కన్వీనర్, డీఆర్‌డీఓ సాంబశివరావు, బీసీ అభివృద్ధి అధికారిణి ఝాన్సీరాణి, గిరిజన అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, మైనారిటీ సంక్షేమ అధికారిణి కాంతమ్మ, కెనరా బ్యాంక్ అడ్మిన్ మేనేజర్ వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్లు, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్లు, పంచాయతీరాజ్ శాఖాధికారులు, లీడ్ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# కేంద్రాలకు వచ్చిన ప్రతి గింజను వెంటనే తుకాలు చేయాలి

- రైతులకు ఇబ్బందులు కలిగిస్తే ఉరుకునేది లేదు
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉప్పరి రమేష్ కుమార్



**పెద్దేముల్ మండల మంబాపూర్ వరి దాస్యం కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు రమేష్ కుమార్**

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (మే 23):** వరి రైతులకు ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉప్పరి రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల మంబాపూర్ వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పెద్దేముల్ మండల పార్టీ అధ్యక్షుడు వీరేషం తో కలసి సకాలంలో తుకాలు జరుగుతున్నాయా, రైతులు పడుతున్న ఇబ్బందులను వారిని అడిగి తెలసుకున్నారు. ఇంత వరకు ఎంత దాన్యం, ఎంత మంది రైతుల వద్ద సేకరించారు, ఇంక ఎంత రావలసి ఉందని మంబాపూర్ కొనుగోలు కేంద్రం ఇన్చార్జీ నజీరన్ను అడిగి తెలసుకున్నారు. రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా బార్దాన్కు అందచేయాలని సూచించారు. గత వారం రోజుల నుండి దాన్యం రైతులు ప్రధాన రహదారులపై దాన్యంను పోసుకోని నానా ఇబ్బందులు పడుతున్నందున వరి కొనుగోలు కేంద్రం వచ్చి కాస్త తడిసిన దాన్యంను కూడా ఖరీదు చేయాలని ఆయన ఉన్నతాధికారులను కోరారు. వారం రోజుల నుండి కురుస్తున్న అడప, దడప వర్షాలకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని, కనీసం ప్రభుత్వం బార్దాన్లు కూడ సమయానికి అందచేయక పోవడం ఎంత వరకు న్యాయమంటున్నారు. మండల రెవెన్యూ, వ్యవసాయ అధికారులు వెంటనే స్పందించి రైతులకు బార్దాన్తో పాటు సకాలంలో తుకాలు జరిగేల చూడాలని ఉప్పరి ఎ రమేష్ కుమార్ పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ ను కోరారు. కేంద్రం వద్ద తడిసిన ధాన్యంను వెంటనే తుకాలు చేయాలన్నారు. కనీసం కేంద్రాలకు దాస్యం తీసుకొచ్చిన రైతులకు తాడ్వాన్ లు కూడ అందచేయక పోవడం ఎంత వరకు న్యాయ మంటున్నారు. ముఖ్యంగా వరి కోనుగోలు కేంద్రాలను పెంచడంతో పాటు తుకాలు చేసే లేబర్లను కూడ పెంచాలని కోరాడు. వారి తో పాటు పెద్దేముల్ మండల బీజేపీ మండల అధ్యక్షుడు జంగం వీరేశం, మండల నాయకులు రాంచెందర్, భూమి నరసింహ, రమేష్ సాగర్, శంకర్ తో పాటు తదితరులు పాల్గోన్నారు.




**ఎమ్మార్వో వెంకటేష్ ప్రసాద్‌తో మాట్లాడుతున్న రమేష్ కుమార్**

# నాణ్యమైన విద్యకు శిక్షణే బలమైన పునాది

- బోధనలో నూతన ఒరవడికి ఉపాధ్యాయుల సహకారం కీలకం - డీఈవో విజయ కుమారి



**ఉపాధ్యాయులకు తగు సూచనలు చేస్తున్న జిల్లా విద్యాధికారి విజయ కుమారి**

**శామీర్‌పేట,మేజర్ న్యూస్ (మే,23):** "విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్యాన్ని సాధించాలంటే ఉపాధ్యాయులు శిక్షణలో భాగంగా పొందిన పరిజ్ఞానాన్ని తరగతులకే పరిమితం కాకుండా విద్యార్థుల మనోభావాలకు అనుగుణంగా వినియోగించాలి" అని మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా విద్యాధికారిణి ఐ. విజయ కుమారి పేర్కొన్నారు. శుక్రవారం తూముకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణ తరగతులను ఆమె తనిఖీ చేశారు. అనంతరం ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ – "నూతన బోధనా సాంకేతికతలతో విద్యా నాణ్యత పెరుగుతుంది. అధ్యయన విధానాల్లో మార్పులు రావాల్సిన అవసరం ఉంది" అని అన్నారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో శామీర్‌పేట ఎంఇవో ఆర్. కమలాకర్, రిసోర్స్ పర్సన్లు ఎర్ర రాజు, శశికుమార్, డి. పుష్పలత, శ్వేత, హరిశంకర్, శివనాగరాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో జరిగిన పెండ్లి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నేత శ్రీనివాస్ రెడ్డి

నూతన వధువరులను ఆశీర్వాదించిన బుయ్యని "దంపతులు"



**తాండూరు మేజర్ న్యూస్:( మే 23)**తాండూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,ఆర్బిఓఎల్ ప్యాక్టరీ అధినేత ఐన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, మరియు ఆయన సతీమణి ఐన శ్రీమతి సరళ శ్రీనివాస్ రెడ్డిలు తాండూరులో శుక్రవారం నాడు జరిగిన పెండ్లి వేడుకల్లో పాల్గొన్నారు.పలువురు నేతలు, తదితరులతో కలిసి వారు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు,ఉదయం నుండి మధ్యాహ్నం వరకు జరిగిన వివిధ శుభకార్యక్రమాలల్లో పాల్గొని నూతన వదువరులను ఆశీర్వాదించారు.శ్రీనివాస్ రెడ్డి వెంట పలువురు నేతలు, తదితరులు ఉన్నారు.

## విజయవిద్యాలయ ఉన్నత పాఠశాలలో

# అడ్మిషన్స్ ప్రారంభం

కోర్టు ఆదేశాలతో అన్నీ సజావుగా ... పాఠశాల కమిటీ వెల్లడి



**తాండూరు మేజర్ న్యూస్ (మే 23)** తాండూరు పట్టణంలో గతంలో ఎంతో ప్రసిద్ధి గాంచిన విజయ విద్యాలయ ఉన్నత పాఠశాలకు మళ్ళీ ఎంతోమంచి రోజులు వచ్చాయి. ఈ పాఠశాలపై కొందరు గిట్టని వారు కొన్ని ఆరోపణలు, విమర్శలు, చేయడం, మరియు కోర్టు మెట్లు ఎక్కడంతో కొన్ని ఇబ్బందులు వచ్చాయి, ఎట్టకేలకు కోర్టు ఆదేశాలతో పాఠశాల కమిటీ ముందుకు వెళ్లి కోర్టు ఆదేశాల తో పాఠశాల ప్రారంభం కు శ్రీకారం చుట్టింది.. ఈ మేరకు శుక్రవారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు కోర్టు ఆదేశాలతో పాఠశాల ను ప్రారంభం చేస్తున్నట్లు పేర్కొన్నారు న్యాయస్థానం ఆదేశాల మేరకు పాఠశాల ను ప్రారంభం చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి వారు ధన్యవాదములు చెప్పారు.

# బీజేఎంసీలో రెచ్చిపోతున్న అక్రమ నిర్మాణదారులు

▶▶ కిందిస్థాయి అధికారుల సహకారంతో అక్రమ నిర్మాణాలు ▶▶ అనుమతులు లేకపోయినా చేతులు తడిపితే చాలు ఏ నిర్మాణమైన చేపట్టవచ్చని భరోసా ▶▶ భారీగా ప్రభుత్వ ఖాజానకు గండికొడుతున్న బీజేఎంసీ అధికారులు ▶▶ చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు




గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 23): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. అధికారుల కక్కుర్తితో ఈ వ్యవహారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతుందని స్థానికులు చెబుతున్నారు. అధికారుల నిర్లక్ష్యానికి స్థానికంగా రోజురోజుకు అక్రమ నిర్మాణాలు పెరిగిపోతున్నాయంటూ స్థానిక ప్రజలు తెలుపుతున్నారు. ఈ విషయంపై అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడ కేకే నగర్ ఫేస్ టులో ప్రధాన కూడ లిలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టినట్లు సమాచారం. అయినా అధికారులు ఈ నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకోవడంలో వైఫల్యం చెందుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో కింది స్థాయి సిబ్బంది కారణంగా అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల పెరిగిపోతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఖాజానాకు భారీగా గండిపడుతుందని ప్రజలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. అధికారుల కక్కుర్తితోనే ఈ తతంగం కార్పోరేషన్‌లో జరుగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో అక్రమ నిర్మాణదారులు తమకు తోచిన విధంగా నిర్మాణాలను కొనసాగిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు జేబులు తడిపితే అక్రమ నిర్మాణాలు ఎలాగైనా చేసుకోవచ్చనేలా స్థానికంగా అధికార యంత్రాంగం ప్రవర్తిస్తుందని ప్రజలు మండిపడుతున్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఆరె మైసమ్మ దేవాలయం వెనుకల 500 గజాలలో ఫంక్షన్ హాల్ నిర్మిస్తున్న నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని తెలిసి ఆ నిర్మాణదారుడికి కార్పోరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు సహకరిస్తున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినా వారు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా మున్సిపల్ ఉన్నతాధికారులు దృష్టికి సారించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

కింది స్థాయి అధికారుల నిర్వాకం..

కార్పోరేషన్ పరిధిలో అనుమతులు లేని నిర్మాణాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. కొంత మంది కింది స్థాయి సిబ్బంది కక్కుర్తి కారణంగా అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. నిర్మాణాలు చేపట్టే వారికి కార్పోరేషన్ కింది స్థాయి సిబ్బంది అనుమతులు తీసుకోకపోయినా ఏమి కాదు మేమున్నామని, తమకు కావాల్సింది మీరు ఇస్తే చాలు అన్ని మేము చూసుకుంటామని చెబుతుండటంతో నిర్మాణదారులు అనుమతులు తీసుకోవడం మానేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోకుండా టౌన్ ప్లానింగ్‌లోని కొంత మంది సిబ్బంది లక్షల్లో ముడుపులు తీసుకొని అక్రమ నిర్మాణదారునికి వత్తాసు పలుకుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి కార్పోరేషన్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం



బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్(మే 23): ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోనే కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని మహేశ్వరం నియోజకవర్గ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం నాడు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 20వ 31వ డివిజన్లకు సంబంధించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇండ్ల నిర్మాణం కోసం చేపట్టిన ఆర్థిక సహాయం లో భాగంగా ఇండ్ల మంజూరైన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ఐదు లక్షల రూపాయలు విడుదల చేయడం జరుగుతుందని, ముందుగా లక్ష రూపాయలు విడుదల చేసి దఫాల వారీగా మిగతా మొత్తం నేరుగా లబ్ధిదారునికి అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి, నారాయణ గౌడ్, చంద్రపాల్ రెడ్డి, పెద్దబావి బాబు, నయనాచారి, సోమేశ్ నాయక్, వార్డు ఆఫీసర్ శ్రీకాంత్, వికాస్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల కాంగ్రెస్ లక్ష్యం: మాజీ కౌన్సిలర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 23):పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని జల్ పల్లి మున్సిపాలిటీ 16వ వార్డు మాజీ కౌన్సిలర్ బుడమల యాదగిరి అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాన్ని గురువారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పేదవారికి సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం 5 లక్షలు ఆర్థిక సహాయం అందజేసి ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ 16వ వార్డులో సొంత స్థలం కలిగి ఉన్న ఎనిమిది మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన పత్రాలు లబ్ధిదారులకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ గౌడ్, బాబు, నవాజ్, ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ఉన్నారు.

# మాజీ సర్పంచ్ బొర్రా వెంకటేష్ ముదిరాజ్ సేవలు చిరస్మరణీయం

## -స్థానిక నాయకులు సందీప్ ముదిరాజ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 23):

బండ్లగూడ జాగీర్ మాజీ సర్పంచ్ బొర్ర వెంకటేష్ ముదిరాజ్ ఆత్మకు శాంతి చేకూరాలని సందీప్ ముదిరాజ్ అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ మాజీ సర్పంచ్ బొర్రా వెంకటేష్ ముదిరాజ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సందీప్ ముదిరాజ్ మాట్లాడుతూ.. వెంకటేష్ ముదిరాజ్ మాజీ సర్పంచ్‌గా బాధ్యతలను ఎంతో నిబద్ధతతో నిర్వహించేవారని గుర్తు చేశారు. ఆయన చేపట్టిన అభివృద్ధే నేటికీ దర్శనమిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇండ్ల పథకం



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే 23) నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇండ్ల పథకం నిలుస్తుందని కాంగ్రెస్ నాయకులు చెప్పారు. శుక్రవారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డు విటాయిపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రోసిడింగ్ లను అందజేసి ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఇందిరమ్మ పథకం ను నాడు వైయస్సార్, నేడు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిపేదల సొంతింటి కలలను నిజం చేస్తున్నారని పేర్కొన్నారు. ఆర్థిక స్థోమత లేని నిరుపేద ప్రజలకు పథకం ద్వారా మేలు జరుగుతుందని చెప్పారు. అర్హులైన నిరుపేదలకు అంచెలంచెలుగా ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం అందజేస్తుందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, నాయకులు శ్రీధర్ నాయక్, రాజు, శ్రీనివాస్ రెడ్డి, సురేష్ నాయక్, రవి నాయక్, పర్వతాలు, వెంకటేశ్వరరెడ్డి, మల్లేష్ , బాలు, మురళి, దావీద్ లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.

# నిరుపేదలకు అభయహస్తం ఇందిరమ్మ పథకం

## సొంత ఇంటి కల నిజం చేస్తున్న సీఎం రేవంత్

### మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్( మే 23): నిరుపేదలకు అండగా తరతరాలకు మరువనిది ఇందిరమ్మ ఇండ్ల పథకమని మాజీ యువజన అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ 26వ డివిజన్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు సంబంధిత మంజూరు పత్రాలను మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ఉంటుందని ఆర్థిక స్థోమత లేని నిరుపేద ప్రజలు ఎంతో మేలు జరుగుతుందని ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇస్తున్నారు. ఈ పథకం ప్రజాప్రతిష్టంలో నమోదు చేసుకున్న అర్హులందరికీ దశలవారీగా వారికి సొంత ఇంటి కలలు నెరవేరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐదవ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదుల ప్రతాపరెడ్డి, కాట్ల యాదయ్య గౌడ్, బాలు నాయక్, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు రాజీ ఖాన్ అయోధ్య చారి, జల్ల రమేష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, రఘు, ముత్యంరెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జంగయ్య, వినోద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు జయలక్ష్మి, పద్మ నరసింహ, షేక్ సఫియాకు ఇందిరమ్మ ఇంటి పథకం పత్రాలను అందజేశారు.

## అక్రమంగా భూ కబ్జాకు యత్నించిన ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదు

జిల్లేడు– చౌదరి గూడెం:( మే:24): మండల పరిధిలోని గుబ్బం పల్లి గ్రామంలో అక్రమంగా భూ కబ్జా చేసిన వ్యక్తుల పై కేసు నమోదు చేశామని స్థానిక ఎస్ ఐ విజయ్ తెలిపారు. ఎస్ ఐ విజయ్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గుబ్బం పల్లి గ్రామ శివారులో ఉన్న సర్వే నంబర్ 4/ఆ/ఆ లో 16. గుంట ల భూమిని గుబ్బం పల్లి గ్రామానికి చెందిన బండి లక్ష్మీనారాయణ గత మూడు సంవత్సరాల క్రితము కొనుగోలు చేసి నాడని అప్పటి నుండి ఆయనే కస్తులో ఉన్నట్టు ఎస్ ఐ తెలిపారు. అక్రమంగా భూ కబ్జా చేసిన వ్యక్తుల పై కేసు నమోదు అయిందని ఆయన తెలిపారు. ఈ నెల 15. నా అక్రమంగా భూమి నీ దున్నిన వారు అదే గ్రామానికి చెందిన పెద్ద కుర్వా నర్సింలు, పెద్ద కూర్వా సురేష్ అనే వ్యక్తులు భూమి చుట్టూ పినిషింగ్ చేసిన వాటిని ట్రాక్టర్ తో అన్ని కడిలను విరగగొట్టి నరాని అట్టి వ్యక్తుల పై బాధితుల పై చట్టరీత్య చర్య తీసుకోవాలని బాధితుడు బండి లక్ష్మీనారాయణ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్ తెలిపారు.

# విత్తన శుద్ధి మేలైన నూతన రకం విత్తనాలను వాడుకోవాలి

- రసాయనిక ఎరువులు తగ్గించాలి
- పంటల మార్పిడి తప్పకుండా ఉండాలి
- శాస్త్ర వేత్త సుధారాణి


పెద్దేముల్‌లో ఏర్పాటు చేసిన రైతు ముంగిట్లో శాస్త్రవేతులు కార్యక్రమంలో మాట్లాడుతున్న శాస్త్రవేత సుధారాణి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (మే 23):** విత్తన శుద్ధి చేసి, మేలైన నూతన రకం విత్తనాలను వాడుకోవాలని శాస్త్రవేత సుధారాణి అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని రైతు వేధిక ఆవరణల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు ముంగిట్లో శాస్త్రవేతల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాస్త్రవేతలు సుధారాణి, పరిమళలు పాల్గోని మాట్లాడుతూ పంటలు సాగుచేసే రైతులు విత్తన శుద్ది చేసిన విత్తనాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కందిలో మేలైన నూతన రకం ఎంచుకోవాలన్నారు. .వర్షాదార పంటల్లో అంతర పంటలను సాగుచేసుకోవాలని సూచించారు. రసాయన ఎరువుల వాడకం భారం అవుతుందని, వీటి వినియోగంతో భూసారం కూడ తగ్గుతుందన్నారు. సేంద్రియ ఎరువులు వాడితే చీడ పీడల బెడవ తప్పడంతో పాటు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందవచ్చున్నారు. వ్యవసాయంలో సలహాలు, సూచనలు ఇస్తున్న రైతులు మాత్రం రసాయన ఎరువులు పై ఆసక్తి చేపుతున్నారన్నారు. రసాయనాలు అధికంగా వాడటంతో నేల ఆరోగ్యం, దెబ్బతింటుందని, అలాగే పురుగుల మందుల వలన చిత్ర పురుగులు మరియు వాన పాములు వంటి జీవులు నశించిపోతాయని తెలిపారు. పంట మార్పిడి విధాన ద్వార మట్టికి సారం పెరుగడం, తెగుళ్లు, పురుగుల జీవచక్రాలు విచ్చిన్నం కావడం వల్ల మట్టి ప్రభావం తగ్గుతుందని వివరించారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు సమయంలో రషీదులు తప్పకుండా తీసుకోవాలని, వాటిని భద్రపరుచడం. వల్ల పంట నష్టపోతే పరిహారం తీసుకునే అవకాశ ఉందన్నారు. కే. శేఖర్ మాట్లాడుతూ భూసారాన్ని పరి రక్షించడం కోసం మట్టి పరీక్షలు చేసి ఫలితాల ఆధారంగా మాత్రమే ఎరువులు వినియోగించాలన్నారు. చౌడు నేలల్లో జీలుగ విత్తనాలు వెదజల్లితే పూత సమయంలో కలియ దున్నడం వల్ల మట్టికి సారం పెరుగుతుందన్నారు. యూరియ అధిక వాడటం వల్ల పంటల్లో చీడ పీడలు పెరిగి ఖర్చు భారం పెరుగుతుందని చెప్పారు. పచ్చి రొట్టెల పంటలు అయిన జనుము, జీనుగలు వెదజల్లిన తరువాత పరి సాగుల్లో నత్రజ ఎరువులను 25శాతం తగ్గించాలని సూచించారు. సేంద్రియ ఎరువులతో పండించిన పంటలు ఆరోగ్యానికి మంచివన్నారు. కాగ పలువురు రైతులు సమావేశంలో తమకు ప్రభుత్వం అందచేస్తున్న విత్తనాలు, ఎరువులు సకాలంలో అందటం లేదని, విత్త నాలు వేసిన తరువాత ప్రభుత్వం అందచేయడంతో వాటిని మర్కెట్లో అమ్ముకోవలసి వస్తుందని ప్రభుత్వం సకాలంలో విత్తనాలు అందేలా చూడాలని పలువురు రైతులు కోరారు. అదే విధంగా మండల కేంద్రంలో కొంత మంది ఎరువుల దుఖాణాల యజమానులు ఎరువులు విత్తనాలు ఇష్టం వచ్చిన ధరలకు విక్రయాలు చేస్తున్నారని, ఈ విషయాన్ని పలు మార్లు పిర్యాదులు చేసిన లాభం లేదని, ఇప్పటి కైన ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విక్రయాలు జరిగేల చుడాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఆంజయ్య, ఆదర – రైతు నారాయణ, పెద్దేముల్ ఏఓ ప్రవీన్ ప్రీతమ్, ఏఈఓలు వినయ్, చంద్రకళ, స్వాతి, శివరాజ్తో పాటు తదితరులు పాల్గోన్నారు.

# తూముకుంటలో అనధికార నిర్మాణాలపై కఠిన చర్యలు తప్పవు

- ప్రభుత్వ అనుమతులు లేనివి ఉపేక్షించం
- కమిషనర్ జి. వెంకట గోపాల్




**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మే 23):**
ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని తూముకుంట మున్సిపాలిటీ కమిషనర్ జి. వెంకట గోపాల్ పేర్కొన్నారు . శుక్రవారం కమిషనర్ ఆదేశానుసారం టౌన్ ప్లానింగ్ అధికారి ఏ. శ్రీధర్, మున్సిపాలిటీ సిబ్బంది ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని దేవరయంజాల్‌లో మున్సిపాలిటీ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన తిరుమల కాలనీ, ఎస్సీ కాలనీ మధ్యలో ఉన్న కాంపౌండ్ వాల్‌ను మున్సిపల్ చట్టం ప్రకారం జెసిపి సహాయంతో తొలగించి, రెండు కాలనీల మధ్య మార్గాన్ని సుగమం చేశారు.
ఈ సందర్భంగా కమిషనర్ వెంకట్ గోపాల్ మాట్లాడుతూ %-% “మున్సిపల్ చట్ట ప్రకారం అనుమతులు తీసుకొని, ఆ నిబంధనల మేరకు నిర్మాణాలు చేపట్టాలి. నిబంధనలు ఉల్లంఘిస్తే తక్షణ చర్యలు తప్పవు. పట్టణ ప్రజలు అధికార అనుమతులతో కూడిన ప్లాన్‌లకు అప్లికేషన్ సమర్పించాలి. అనధికారిక నిర్మాణాలను ఉపేక్షించబోము,” అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.
మున్సిపల్ నిబంధనలు: మున్సిపల్ చట్టం ప్రకారం – భవన నిర్మాణానికి ముందుగా పురపాలక సంస్థకు ప్లాన్ సమర్పించాలి. ఆమోదించని ప్లాన్‌తో నిర్మాణం చేపట్టడం నిబంధనలకు విరుద్ధం. ఓపెన్ స్పేస్, రోడ్డు వెడల్పులు, కాలనీల మధ్య మార్గాలు ఖచ్చితంగా పాటించాలి. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సంబంధిత నిర్మాణాలపై తొలగింపు, జరిమానాలు వంటి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.


జెసిపి సహాయంతో అడ్డుగోడను తొలగిస్తున్న సిబ్బంది

# సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ అందజేత...

ఎస్ఐ రమేష్ కుమార్




కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 23) సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైలను సులభంగా తెలుసుకోవచ్చని ఎస్ఐ రమేష్ కుమార్ పేర్కొన్నారు. కుల్కచర్ల గ్రామానికి చెందిన మహేష్‌గత జూన్ 1వ తేదీ ఎస్బిఐ బ్యాంకు దగ్గర మొబైల్ ఫోన్ దొంగిలించడం జరిగింది. ఈ విషయమై పోలీసులకు పిర్యాదు చేయగా సిఈఐఆర్ విధానం ద్వారా మొబైల్‌ను పట్టుకోవడం జరిగింది. శుక్రవారం ఫోన్ యాజమాని మహేష్ కు ఎస్ఐ రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ కుమార్ మాట్లాడుతూ...
మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తి ఆధార్‌కార్డు, ఫోన్ ఐఎంఈఐ నంబర్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వెబ్‌సైట్‌లోకి లాగినై అప్‌లోడ్ చేయడం జరిగిందన్నారు. పోర్టల్ ద్వారా మొబైల్ బ్లాక్ చేసి సిమ్‌కార్డులు మార్చిన వెంటనే ట్రేస్ చేసి సమాచారం అందించడంతో వారి వివరాలను తెలుసుకుని ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు రాఘవేందర్, తదితరులు ఉన్నారు.

## నిరుద్యోగ యువతకు శుభవార్త..

# ప్రైవేట్ రంగంలో ఉద్యోగ మేళా

- మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి
- మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అగ్గనూర్ వేరేశం



**యాలాల మేజర్ న్యూస్:(మే 23)** నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా ముందుకు సాగడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 29న ఎమ్మెల్యే మనోహర్ ఆధ్వర్యంలో పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి కాంగ్రెస్ యూవజన సంఘం అధ్యక్షులు వేరేశం అన్నారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్ (ఈజీఎంఎం) సహకారంతో దాదాపు 50 కంపెనీ నుంచి మెగాజాబ్ మేళా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.29న ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వివిధ కంపెనీలలో 10వేల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు,కార్యకర్తలు సమన్వయంతో జాబ్ మేళాను జయప్రదం చేసేవిధంగా పనిచేయాలన్నారు.ప్రతి కుటుంబ నుంచి నిరుద్యోగులను తరలించేలా చూడాలన్నారు.

# తాండూరులో నిరుద్యోగ యువతకు ఉత్తమ భవిష్యత్తు అందించడమే నా ధ్యేయం

తాండూరు ఎమెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే.

**తాండూరు మేజర్ న్యూస్(మే 23):**
తాండూరు ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు ఉత్తమ భవిష్యతు అందించడమే నా ధ్యేయం అని అందుకు అనుగుణంగా ముందుకు సాగుతానని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.తాండూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నాడు సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూరు ప్రాంతం యువతకు మంచి భవిష్యత్తు అందించడం కోసం ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్టు ఆయన పేర్కొన్నారు.అందుకుగాను ఈ ప్రాంతం నిరుద్యోగులు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఇందులో భాగంగానే ఈ నెల 29 వ తేదీన బుయ్యని గారి ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ జాబ్ మేళా వినాయక కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసినట్లు ఇందులో యాభై కంపెనీలకు చెందిన వారు పాల్గొంటున్నారని,దాదాపుగా పది వేల ఉద్యోగాలు లభిస్తాయని,ఇందులో ఎసెస్సీ,ఇంటర్,డిగ్రీ,పీజీ,బిటెక్ చదివిన వారు పాల్గొనవచ్చు అని ఆయన తెలిపారు.ఇందులో నైపుణ్యం ఉన్న ప్రతి ఒక్కరు ఉద్యోగం సాధించుకోవచ్చు అని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశం లో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నేతలు,తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం కృషి

**▸ రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ముఖ్య కార్యదర్శి (సీఈఓ-సెర్ప్) దివ్య**



**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 23):**
గ్రామీణ పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ముఖ్య కార్యదర్శి (సీఈఓ-సెర్ప్) దివ్య అన్నారు. శుక్రవారం కొడంగల్ పట్టణంలోని కడా కార్యాలయంలో గ్రామీణ పేదరిక నిర్మూలన కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సమ్మిళిత జీవనోపాదుల కార్యక్రమం- మహిళా సంఘాల పాత్ర అనే కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన కొడంగల్ మండల మహిళా సమాఖ్య, జిల్లా మహిళా సమాఖ్య సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో సీఆర్పీల సహకారంతో అత్యంత పేదరికంలో ఉన్న వారిని గుర్తిస్తూ వారిని పేదరికం నుంచి బయటకు తీసుకు వచ్చేందుకు కావలసిన సహాయ సహకారాలు అందించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఎలాంటి పైరవీలకు, అవకతవకలకు తావు లేకుండా పేదలకు న్యాయం జరిగేలా ఈ కార్యక్రమాన్ని గ్రామ ఐక్య సంఘాలు, మండల మహిళా సమాఖ్య సభ్యులు చేపట్టాలన్నారు. అనంతరం ఆమె జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ముఖ్య శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. సమ్మిళిత జీవనోపాదుల కార్యక్రమం గూర్చి వివరిస్తూ అందులో ఎంపిక చేయబడే అత్యంత నిరుపేద కుటుంబాలకు ఆయా శాఖల నుంచి సంపూర్ణ సహకారాలు అందించాలని తెలిపారు. అనంతరం కొడంగల్ మండలంలోని అంగడి రాయచూరు గ్రామంలో మహిళా శక్తి కుట్టు కేంద్రంను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అధికారులతో కలిసి పరిశీలించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్, జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్, కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జానకి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అంజమ్మ, పీడీ డీఆర్డీఏ శ్రీనివాస్, సెర్ప్ సీవోవో రజిత, టీజీఐఎల్పీ స్టేట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ జయరాం, రవీందర్ రావు, సెర్ప్ డీపీఎంస్ రామ్మూర్తి, శ్రీనివాస్, ఆర్ఎం ఉదయ కుమారి, టీజీఐఎల్పీ జిల్లా కో ఆర్డినేటర్ గోనె రవి, మండల కో ఆర్డినేట్ భూపతి తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ మైనింగ్ చేసే వారిపై ఉక్కుపాత

**▸▸ ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా గనులతో రకాలు చేసిన వారిపై కఠిన చర్యలు**

**▸▸ మైనింగ్ ఏడి సత్యనారాయణ**



**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ మే 23:-** ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని గండి కొడుతూ గళ్ళ తవ్వకాలు చేపట్టుకున్న వారిపై మైనింగ్ అధికారులు ఉక్కుపాతం ఉన్నారు శుక్రవారం మండల పరిధిలోని ఓ గిపూర్, కరన్ కోట్ గ్రామంలో అక్రమ మైనింగ్ కొనసాగుతున్నట్లు పత్రికల్లో రావడంతో మైనింగ్ ఏడి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు అక్రమంగా కొనసాగుతున్న గనుల విద్యుత్ కనెక్షన్ తొలగించారు ఈ సందర్భంగా మైనింగ్ ఏడి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని గండి కొడుతూ, అక్రమంగా గనులు తవ్వకాలు చేపడితే వారిపై చట్టరీత్యా చర్యలకు బాధ్యులు అవుతారని సూచించారు ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకొని గనుల తవ్వకాలు చేపట్టాలని సూచించారు ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వకాలు చేపట్టొద్దని, చేపట్టిన యెడల వారిపై జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందిస్తాం

**-రాజీవ్ యువవికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి -ఎమ్మెల్యే కాలె యాదయ్య**



**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 23) :**
అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గంలోని ఐదు మండలాల ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అర్హులైన ప్రతి ఒక్కరికి రాజీవ్ యువవికాస్ పథకాన్ని అందించాలని ఎంపీడీవోలకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన లబ్ధిదారులు 400చదరపు మీటర్ల నుండి 600చదరపు మీటర్ల వరకు ఇళ్లు కట్టుకోవాలని సూచించారు. తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2వ నుంచి రాజీవ్ వికాస్ లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. ఈసమావేశంలో ఎంపీడీవోలు హిమబిందు, సంధ్య, అనురాధ, వెంకయ్య, అపర్ణ తదితరులు ఉన్నారు.

# టిబి వ్యాది పట్ల భయం వద్దు

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 23):**
టిబి వ్యాది సోకిన వారు ఎలాంటి భయభ్రాంతులకు గురి కావద్దని మంచి ఆహారం తీసుకుని మందులు వాడితే క్షయ వ్యాది తగిగపోతుంద ని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ భవనంలో టిబి అలర్ట్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో టిబి రోగులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే రోగులకు న్యూట్రిషన్ కిట్‌లు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిబి వ్యాది గ్రస్థులకు ప్రభుత్వం ఖరీదైన మందులను ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. దీంతో పాటు ప్రతి రోగికి పౌష్టికాహారం అందించేందుకు వారి అకౌంట్లో వెయ్యి రూపాయలను జయ చేస్తుందన్నారు. టిబి అలర్ట్ ఆఫ్ ఇండియా సంస్థ అందిస్తున్న కిట్లను రోగులు సద్వినియోగం చేసుకోవాని కోరారు. స్వచ్ఛంద సంస్థ పంపిణీ చేస్తున్న కిట్‌లో మూడు కిలోల గోదుమ పిండి, మూడు కిలోల బియ్యం, ఒక కిలో కందిపప్పు, కిలో పల్లీలు, అరకిలో బెల్లం అందిస్తున్నార న్నారు. డిప్యూటి డిఎంహె చ్‌వోడ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు జ్వరం, రాత్రి సమయంలో చెమటలు పట్టడం, బరువు తగ్గడం, చాతీలో నొప్పి ఉన్నట్లయితే వారిలో క్షయ వ్యాది ఉండే అవకాశాలున్నాయన్నారు. సరైన చికిత్స తీసుకుని, మంచి పౌష్టికాహారం తీసుకుంటే వ్యాదిని అరికట్టవచ్చని రోగులకు సూచించారు. ఇలాంటి లక్షణాలు ఉన్న వారు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి ఉచితంగా తెమడ పరీక్ష చేసుకుని, ఎక్స్‌రే ద్వారా రోగ నిర్ధారన చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జ్ డాక్టర్ విష్ణు, వైద్యాదికారులు, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, టిబి సూపర్‌వైజర్లు రవికుమార్, షఫీ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.




# అక్రమ నిర్మాణాన్ని తొలగించిన మున్సిపల్ సిబ్బంది



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 23) ఆమనగల్లు పట్టణంలోని టీచర్స్ కాలనీలోని సర్వే నెంబర్ 669/ ఆ లో కబ్జా కు గురైనసుర సముద్రం చెరువు కాలువ(నాలా) స్థలం లో అక్రమ నిర్మాణాన్ని శుక్రవారం మున్సిపల్ సిబ్బంది తొలగించారు. దర్జాగా చెరువు కాలువ స్థలం కబ్జా అనే సూర్య దినపత్రికలో శుక్రవారం కథనం వెలువడినది. అందుకు స్పందించిన మున్సిపల్ సిబ్బంది అక్రమంగా చేపడుతున్న షెడ్డు నిర్మాణాన్ని తొలగించారు. కాలనీ వెంచర్ లో కాలువ పక్కన ప్లాట్ కొనుగోలు చేసిన వ్యక్తి కాలువ స్థలాన్ని కబ్జా చేసి సిమెంటు పలకలతో నిర్మాణం చేపడుతున్నట్లు, ఇదే స్థలాన్ని గతంలో అదే ప్లాట్ యజమాని కబ్జాకు పాల్పడగా గతంలో కూల్చి వేసిన విషయాన్ని కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. స్పందించిన కమిషనర్ శంకర్ అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని ఆదేశించడంతో కార్యాలయ సిబ్బంది నిర్మాణాన్ని కూల్చివేశారు. చెరువు కాలువ ద్వార రైతుల పంట పొలాలకు సాగు చేసుకునేందుకు నీరువెళ్తుందని, కాలువ స్థలం ఆక్రమణకు గురైతే నీరు కాలనీలోకి చేరే ప్రమాదం ఉండడమే కాకుండా రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతాయని ఆందోళన చెందిన కాలనీవాసులు ఫిర్యాదు చేసినట్లు వివరించారు.ఫిర్యాదుకు స్పందించి సమస్యను పరిష్కరించిన మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి కాలనీవాసులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# గర్భిణీల ఆరోగ్య పరిరక్షణకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ శ్రీకారం

## –బిఆర్ ఎస్ సీనియర్ నేత పాలకూర్ల రాజుగౌడ్



మాడ్గుల, మేజర్ న్యూస్ ( మే 23): పేదల అభ్యున్నతిని కాంక్షించి తలకొండపల్లి మాజీ జడ్.పి.టి.సి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కోట్లాది రూపాయలతొ సామాజిక సేవాక్రమాలు నిర్వహిస్తున్నట్లు మాడ్గుల మండల బిఆర్ఎస్ సీనియర్ నేత, నాగిల్ల రైతుసమన్వయసమితి మాజీ అధ్యక్షులు పాలకూర్ల రాజుగౌడ్ తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గర్భిణీల ఆరోగ్య పరిరక్షణను కాంక్షించి తన ట్రస్ట్ ద్వారా ఉచితంగా మెడికల్ కిట్లు పంపిణి చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు నాగిల్ల గ్రామంలో శుక్రవారం బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు సురమల్ల చెన్నయ్య, నాయకులు, ఆశా కార్యకర్యలతో కలిసి గర్భిణీ లకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సమకూర్చిన మెడికల్ కిట్లను రాజు గౌడ్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సేవలను ప్రజలంతా సద్వినీయోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు వెంకటేష్ , బిఆర్ఎస్ నాయకులు మల్లేష్, జగన్, వెంకటయ్య గౌడ్, గ్రామస్తులు, గర్భిణీలు పాల్గొన్నారు.

# పంటల సాగులో శాస్త్రవేత్తల సలహాలు పాటించాలి

## –ఆలూర్‌లో రైతుముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 23) : రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాల, సూచనలతో పంటలు సాగు చేసుకుంటే అధిక దిగుబడి సాధించవచ్చని జయశంకర్ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా.వి.రమ్య, డా.వి.కవితకిరణ్, మండల వ్యవసాయాధికారి శంకర్‌లాల్ అన్నారు. రైతుముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని ఆలూర్ గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... పంటల సాగులో యూరియా వాడకం తగ్గించాలని, పంట మార్పిడి వల్ల నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. చెట్లను పెంచడంతో పర్యవరణాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాల, సూచనలతో పంటలు సాగుచేస్తే అధిక దిగుబడి సాధించవచ్చున్నారు. అనంతరం అయిల్ ఫాం గురించి వివరించారు. నకిలీ విత్తనాల రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏఈవో మౌనిక సూచించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, విద్యార్థులు కె.రాజేష్, అపూర్వ తదితరులు ఉన్నారు.



# ప్రజా పాలనలో అందరికి సంక్షేమ పథకాలు

## జిల్లా మాజీ చైర్ పర్సన్ తీగల అనితారెడ్డి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(మే 23): ప్రజా పాలనలో అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తామని రంగారెడ్డి జిల్లా మాజీ చైర్ పర్సన్ తీగల అనిదాహరినాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అమీర్‌పేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ చాకలి యాదయ్యతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళాలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో పాటు రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ అత్మీయ భరోసాఇచ్చామని తెలిపారు.ఇల్లు లేని ప్రతి పేద కుటుంబనికి ఇండ్ల ఇస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆగీరు విద్యాసాగర్, ఆవుల యాదయ్య, ఇందిరమ్మకమిటీ ఛైర్మన్ ఆవుల రఘుపతి, ఇమ్మిడి ప్రవీణ్ పటేల్, వర్కల రమేష్ గౌడ్ ,ఎర్ర చంద్రమోహన్, భాస్కర్, హైతాబాద్, రాజేందర్, ఈశ్వర్,ప్రసాద్,రమేష్ గౌడ్, బాల్‌రాజ్, షఫి,మల్లేష్, రాజుగౌడ్,శ్రీను,నవీన్ యాదవ్,బాలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు గృహ హక్కు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేదల అభ్యున్నతికి పనిచేస్తున్నారు
- లబ్ధిదారులకు ప్రొసిడింగుల పంపిణిలో యూత్ కాంగ్రెస్ నేత కొప్పుల శేఖర్ గౌడ్

మాడ్గుల, మేజర్ న్యూస్ ( మే 23): కాంగ్రెస్ ప్రభుత్వ. హయాంలో పేదల సొంతింటి కల నిజమై ఇండ్లులేని నిరుపేదలంతా ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు యూత్ కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పుల శేఖర్ గౌడ్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో అందుగుల గ్రామంలోని పేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రొసిడింగులను అర్హులైన లబ్ధిదారులకు శుక్రవారం మాజీ సర్పంచ్ లు , సింగిల్ విండో డైరెక్టర్, మాజీ వార్డుసభ్యులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి శేఖర్ గౌడ్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అవసరమైనా పథకాలను రూపొందించి అమలుచేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామి మేరకు ఇందిరమ్మ పథకం ద్వారా పేద ప్రజల గృహ కలను రాష్ట్ర ప్రభుత్వ నెరవేరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ముత్తమ్మ మైబయ్య, అందుగుల జయలక్ష్మి రాజు ,సింగిల్ విండో డైరెక్టర్ కొప్పుల జగన్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు కృష్ణయ్య, రడంపల్లి రమేష్, యూత్ కాంగ్రెస్ గ్రామఅధ్యక్షుడు పందుల వెంకట్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు అందుగుల వెంకటేష్ ప్రజాపతి, దామర్ల వెంకటయ్య, అశోక్, గిరి , లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని అందజేసిన లాల్ సతీష్ గౌడ్, కళ్లెం నరేష్ గౌడ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 23):ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వాగ్దానాన్ని పూర్తి చేస్తూ, సొంత స్థలం ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించడంతో పేదల సొంతింటి కల నెరవేరిందని మామిడిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు లాల్ సతీష్ గౌడ్, కళ్లెం నరేష్ గౌడ్ లు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మామిడి పల్లి లో సొంత స్థలం ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించేందుకు 5 లక్షల ఆర్థిక సహాయం కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. శుక్రవారం మామిడి పల్లిలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాన్ని,వార్డ్ ఆఫీసర్, ఇందిరమ్మ కమిటీ చైర్మన్ విజయ్ గౌడ్,సభ్యులుఎల్ రితికా, ఇసంపల్లి రాజు మమత, పవన్ కుమార్, మంఖలా భాస్కర్ బేబీ,ద్వారా లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. బడుగువర్గాల ఆత్మ గౌరవం ఇందిరమ్మ ఇల్లు అని, ఇల్లాలి ముఖంలో సంతోషం ఉంటే ఆ ఇల్లు బాగుంటుందన్నారు. ఆ సంతోషం కాంగ్రెస్ ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారానే సాధ్యమని అన్నారు. సొంత స్థలం ఉండి, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా 5 లక్షల ఆర్థిక సహాయం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

## ★తాజా మాజీ సర్పంచ్ ఏనుగు శావణి జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 23): రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం కానుందని తాజా మాజీ సర్పంచ్ ఏనుగు శావణి జంగారెడ్డి అన్నారు. మండలంలోని దెబ్బడగూడలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా మంజూరు కాలేదని, సీఎం రేవంత్‌రెడ్డి ఏడాదిన్నర పాలనలోనే పేదోడికి సొంతింటి కలను నెరవేరుస్తున్నారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు అందుతాయిని ఆమె తెలిపారు.కార్యక్రమంలోఎంపీడీవో, గ్రామ ప్రత్యేక అధికారి సరిత, పంచాయతీ కార్యదర్శి శ్రీహరి గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నీలం వెంకటేష్,మల్లేపల్లి ప్రభాకర్, గాదే యాదగిరి, ద్యారంగుల వసంత,మాజీఓఆప్షన్ సభ్యులు ఎండి,సేలేమాన్ సింగిల్ విండో డైరెక్టర్ టి.జగదీశ్వర్‌రెడ్డి,నాగిల్ల జంగయ్య, జగన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, ఎండి వహీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ ఎల్లమ్మ దేవి 20వ వార్షిక ఉత్సవాలు

## వైభవంగా జమదగ్ని సమేత రేణుకా ఎల్లమ్మ దేవి కళ్యాణోత్సం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలి పురం ఎన్జీఓస్‌కాలనీలో నెలకొన్న శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ దేవి నవ ఏకాదశ వారికోత్సవ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈనెల 21 వ తేదీన ప్రారంభమైన ఉత్సవాలలో బాగంగా ప్రతి రోజు ఆలయంలో ప్రత్యేక పూజలు, యాగములు నిర్వహిం చారు. ఉత్సవాల చివరి రోజైన శుక్రవారం శ్రీ జగద్గురు ఆది శంకరాచార్య హంపి విరూపాక్ష పీఠామహా సంస్థానాధీశ్వరులు శ్రీ విద్యారణ్య భారతీ మహా స్వామి వారి దివ్య కరకమలములచే జమదగ్ని సమేత శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవి కళ్యాణోత్సవము వైభవంగా నిర్వహించారు. ఉత్సవ కార్యక్రమాలకు విశేషంగా హాజరైన భక్తులు, కాలనీల వాసులకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. శ్రీ ఎల్లమ్మ దేవి ఆలయంలో ప్రతి రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆలయ అభివృద్ధి, గోవులకు గో గ్రాసం నిమిత్తం దాతలు తమ శక్తి కొలది ధన రూపేణా, వస్తు రూపేణా విరాళాలు సమర్పించి అమ్మ వారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.